నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

గురువారం 9 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 9, 2023 | NIZAMABAD | పేజీలు PAGES : 12



సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, బీఆర్ఎస్ నాయకులు



నామినేషన్ వేయనున్న కేసీఆర్

## నేడు కామారెడ్డికి గులాబీ బాస్

- డిగ్రీ కళాశాల మైదానంలో ప్రజా ఆశీర్వాద సభ
- కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు
- సభకు పోటెత్తనున్న ప్రజానీకం

-IIIలో

## బీసీ నేస్తం కేసీఆర్

వెనుకబడిన వర్గాలకు బీఆర్ఎస్‌తోనే గుర్తింపు



- బీఆర్ఎస్‌ను కాపాడుకోవడం బీసీల బాధ్యత
- రాష్ట్రంలో గులాబీ పార్టీ గెలవడం చారిత్రక అవసరం
- బీసీలంతా కలిసికట్టుగా కారు గుర్తుకే ఓటు వెయ్యాలి
- 'నమస్తే తెలంగాణ'తో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

3లో..





యాభై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో బీసీలను పట్టించుకోలేదు సరికదా.. కనీసం గుర్తింపు కూడా ఇవ్వలేదు. అదే కేసీఆర్ పాలనలో వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగింది. రాజకీయంగానూ సముచిత స్థానం దక్కిందని బీసీ బిడ్డ, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. గత పాలకులు బీసీలను రాజకీయ వస్తువుగా మాత్రమే చూశారని, కానీ కేసీఆర్ మాత్రం సమస్య లోతుల్లోకి వెళ్లి బీసీలను ఆదుకున్నారని తెలిపారు. వెనుకబడిన వర్గాలకు అత్యంత ప్రాధాన్యమిచ్చే బీఆర్ఎస్ గెలవాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. బీసీల నేస్తం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత వెనుకబడిన వర్గాలదేనని స్పష్టం చేశారు. ఇటీవల నిజామాబాద్‌కు వచ్చిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర 'నమస్తే తెలంగాణ'తో ప్రత్యేకంగా ముచ్చటించారు. కేసీఆర్ ప్రభుత్వం బీసీలకు చేసిన మేలును, మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఆయన వివరించారు.

– నిజామాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

## బీఆర్ఎస్ అంటే ఆత్మీయత.. కాంగ్రెస్ అంటే అహంకారం



గౌడ కులస్తులు బహూకరించిన మోకుతో ఎమ్మెల్సీ కవిత, కల్లు గొబ్బతో ఎమ్మెల్యే షకీల్

- అరిగోస పెట్టేవాళ్లు మనకు అవసరమా?
- కాంగ్రెస్ పాలనలో గౌడ కులస్తులకు ఇబ్బందులు
- గౌడ కులస్తుల గౌరవాన్ని నిలబెట్టింది సీఎం కేసీఆరే..
- ఎమ్మెల్యే షకీల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి
- గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ కవిత

బీఆర్ఎస్ పార్టీ అంటే ఆత్మీయత.. కాంగ్రెస్ అంటే అహంకారమని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బోధన్‌లో బుధవారం నిర్వహించిన గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చే నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

–బోధన్, నవంబర్ 8

వివరాలు 8లో



బాలరాజును పరామర్శిస్తున్న డీసీసీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి

## కాంగ్రెస్‌లో కల్లోలం

- సీనియర్లకు మొండి 'చేయి'
- పారాచూట్లకే టికెట్ల కేటాయింపు
- మనస్తాపానికి గురైన కాసుల, గంగారాం
- ఆత్మహత్యాయత్నం చేసిన బాలరాజు
- స్వతంత్రుడిగా బరిలోకి దిగనున్న గంగారాం

-IIIలో